ఢిల్లీ పబ్లిక్ స్కూల్ భవనం ప్రారంభం

నూతన భవనం ప్రారంభోత్సవంలో దయాకర్‌రెడ్డి, డీపీఎస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి

ఖమ్మం అర్బన్, జూన్ 8 : అత్యాధునిక టెక్నాలజీ, ఆహ్లాదకర వాతావరణం, అంతర్జాతీయ ప్రమాణాలతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నూతన భవనం ఉందని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గోపాలపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వశిష్ట క్యాంపస్‌ను ఆయన ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ డీపీఎస్ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని 4వ సంవత్సరంలో అడుగుపెట్టడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ తర్వాత ఎడ్యుకేషన్‌లో ఖమ్మం జిల్లాకు ఆ ప్రాధాన్యత ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. డీపీఎస్ చైర్మన్ కడారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ అంతా తరగతి గదుల్లోనే ఆధారపడి ఉందని, అక్కడ ఎంత నాణ్యమైన విద్యను ఇస్తే వారి భవిష్యత్ అంత ఉన్నతంగా తీర్చిదిద్దన వాళ్లమవుతామన్నారు. విలువలతో కూడిన విద్య అందించడానికి తమ ఉపాధ్యాయ బృందం ఎప్పటికీ కృషి చేస్తుందని అత్యుత్తమ ఉపాధ్యాయ బృందం మా పాఠశాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీపీఎస్ డైరెక్టర్ కడారి వినీతా రెడ్డి, ప్రిన్సిపాల్ రణధీర్, బ్లూమింగ్ మైండ్స్ అశోక్‌రెడ్డి, వండర్‌కిడ్స్ శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన

సీతిలీతండాలో హనుమాన్ గుడి ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, జూన్ 8: కూసుమంచి మండలం సీతిలీ తండాలో ఆదివారం జరిగిన హనుమాన్‌గుడి ప్రారంభోత్సవం, ముత్యాలగూడెంలో జరిగిన దేవతాముర్తుల ఆలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కందాళతోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, రూరల్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, తిరుమలాయపాలెం అధ్యక్షులు భాషబోయిన వీరన్న, నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కందాల

తిరుమలాయపాలెం, జూన్ 8: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. తాళ్లచెరువు, మేకలతండా, సుబ్లేడు, హైదర్‌సాయిపేట, సుద్దవాగు తండల్లో నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

తలసేమియా చిన్నారులకు మందుల పంపిణీ

మాట్లాడుతున్న వత్సవాయి రవి

ఖమ్మం, జూన్ 8 : సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి మాట్లాడుతూ ఇక నుంచి తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు సంకల్ప సంస్థతో కలిసి నడుస్తామన్నారు. చిన్నారుల కోసం ప్రతి మూడునెలలకు ఒకసారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. చిన్నారుల్లో ఆనందం చూసేందుకు సంకల్ప సంస్థ పదో తరగతి పాస్ అయిన వారిని విమానం ఎక్కిస్తుందని విన్నామని, ఈ సారి తమ బాలాజీ ఎస్టేట్ తరపున 50మంది తలసేమియా చిన్నారులను విమానం ఎక్కించి వారి సంతోషంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి గిరిసింహరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సంకల్ప సంస్థ ఫౌండర్ పి.అనిత, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్ భాస్కర్, వంశీకిరిటి, ఉపేందర్, మధు, ప్రముఖ మీడియా ప్రతినిధి అడప నాగేందర్, డాక్టర్ వెంకట్ పాల్గొన్నారు.

మదన్‌లాల్‌కు ప్రముఖుల నివాళి

రఘునాథపాలెం : మదన్‌లాల్‌కు నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

రఘునాథపాలెం, జూన్ 8 : బీఆర్ఎస్ వైరా నియోజవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్‌కు పలువురు ప్రముఖులు ఆదివారం నివాళి అర్పించారు. మదన్‌లాల్ స్వగ్రామం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో జరిగిన సంతాపసభకు వైరా నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు పెద్దఎత్తున హాజరైన మదన్‌లాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు ఐఏఎస్ మృగంధర్ లాల్‌ను పరామర్శించారు. వైరా నియోజకవర్గానికి, ఎస్టీల అభ్యున్నతికి మదన్ లాల్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నివాళులు అర్పించిన వారిలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఆర్జేసీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, యాదవ సంఘం జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు అజ్మీరా వీరూ నాయక్, బీఆర్ఎస్ మండల నాయకులు, సీపీఐ నాయకులు ఉన్నారు.

మదన్‌లాల్‌కు నివాళి

వైరాటౌన్, జూన్ 8: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జరిగిన మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సంతాప సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మదన్ లాల్‌కి నివాళి అర్పించారు. నాయకులు అంబిక రామారావు, దరిపల్లి శ్రీనివాస్, కోడూరు వెంకటేశ్వర్లు, చుండూరు రవి, దురిశెట్టి గోవిందరావు, పుట్టపర్తి శ్రీను, దురిశెట్టి వెంకటేశ్వరరావు, మెయిల్‌నాటి నాగరాజు, ఈడిగ కృష్ణ, ఈడిగ నాగేశ్వర రావు, నాగు అంబిక ప్రసాద్, అంబిక వెంకటనరసయ్య, కొత్తా శ్రీను, బొమ్మిడాల కృష్ణ, బాడిస నర్సింహారావు, మెయిల్ నైట్ నాగరాజు, మొగ్గ వెంకట్రాములు శ్రద్ధాంజలి ఘటించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మండలంలో మృగశిర కార్తె సందడి

చేపల కొనుగోళ్లకు భారీగా పెరిగిన ఆసక్తి
ఉత్పత్తి తగ్గడంతో పెరిగిన ధరలు

వైరాటౌన్ : చేపలు అమ్ముతున్న దృశ్యం

ఖమ్మం రూరల్, జూన్ 8: ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో ఎక్కడ చూసిన ఆదివారం మృగశిర కార్తె సందడి కనిపించింది.రెండు రోజులుగా ముందుగానే గ్రామాలలో ఉన్నటువంటి చెరువులు, ఇతర జలాశయాలలో సైతం మత్స్యకార్మికార్మికులు చేపల వేట కొనసాగిస్తున్నారు. ఆదివారం మృగశిర కార్తె ప్రారంభం రోజును దృష్టిలో ఉంచుకొని మత్స్యపారిశ్రామిక సొసైటీల సభ్యులు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామాలలో సాగు చేసిన చేపలను పెద్ద మొత్తంలో పట్టి మండల, మున్సిపాలిటీ కేంద్రానికి తరలించారు. ఇతర ఆంధ్రా ప్రాంతం నుంచి సైతం కొందరు కార్మికులు చేపలను దిగుమతి చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చేపల సాగు తగ్గడం, తద్వార ఉత్పత్తి లేకపోవడంతో ఆ ప్రభావం ధరలపై కనపడింది. దీంతో తెల్లరకం చేపలకు కేజీ ఒక్కంటికి రూ200-250 పలుకగా, నల్లరకం చేపలకు కేజీ ఒక్కంటికి రూ450-500 వరకు ధర పలికింది. మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్, వరంగల్ క్రాస్‌రోడ్డు, నాయుడుపేట, జలగంనగర్ తదితర ఏరియాలలో మత్స్యకార్మికులు, ముదిరాజ్‌లు ప్రత్యేకంగా టెంట్లు వేసి చేపల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో చేపలను కొనుగోలు చేసేందకు తెల్లవారు జాము నుంచే నగరవాసుల సందడి కనిపించింది. ప్రతి ఏటా మృగశిర కార్తె రోజున చేపల వంటకం తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందనే నమ్మకంతో కార్తె తొలిరోజున చేపల వంటకం ప్రతి ఇంట్లో సాదారణం అయ్యింది. వేసవి కాలం నుంచి వర్షాకాలంలోకి వెళుతున్నందున ఒక్కసారిగా ఆరోగ్యంలో పెనుమార్పులు జరిగే అవకాశం ఉంటుందని, చేపలకూర తినడంతో ఎలాంటి ఆనారోగ్య సమస్యలు కూడా దరిచేరవనే నానుడి ఉంది. ఈ విషాయలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు.

‘మాగంటి’ మృతికి తీవ్ర సంతాపం

పెనుబల్లి, జూన్ 8: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతి దిగ్భ్రాంతి కరమని కల్లూరు మండల మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ అన్నారు. ఆయన మృతికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గోపీనాథ్ మృతికి బీఆర్ఎస్ నేతలు సంతాపం

మధిర, జూన్ 8: మాగంటి గోపీనాథ్ మృతికి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమలరాజు, నాయకులు పల్లబోతుల వెంకటేశ్వర రావు, రావూరి శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, పెంట్యాల పుల్లయ్య, యన్నం శ్రీనివాస రెడ్డి, వాచేపల్లి లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

గోపీనాథ్ మృతికి బీఆర్ఎస్ నివాళి

ఎర్రుపాలెం, జూన్ 8: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి బీఆర్ఎస్ మండల నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. నాయకులు శీలం కవిత, యన్నం శ్రీనివాసరెడ్డి, సేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గూడూరు రమణారెడ్డి, యరమల కృష్ణారెడ్డి, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, షేక్ మస్తాన్ వలీ, బొర్రా నరసింహారావు, మల్లికార్జున్‌రెడ్డి, కోట శ్రీనివాసరావు, కాళేశ్వరరావు సంతాపం తెలిపారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మృతికి మృతి

కొణిజర్ల, జూన్ 8: జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ మృతికి కొణిజర్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ పోట్ల కవిత దంపతులు సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కమ్మ సేవాసమితి సంతాపం..

పెనుబల్లి, జూన్ 8: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపట్ల పెనుబల్లి కమ్మ సేవా సమితి ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సూర్యదేవర రవి కుమార్, చీకటి రామారావు, చింతనిప్పు సత్యనారాయణ, తాళ్లూరి రవి, ముత్తుం సత్యనారాయణ, అనుమోలు సాంబశివరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, కోమటి ప్రసాద్, బండారుపల్లి నాగేశ్వర రావు, దొడ్డపనేని రవి, కనగాల వెంకట్రావు, కనగాల సురేష్‌బాబు, గోగినేని రమేష్, సత్యనారాయణ ఉన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు

సత్తుపల్లిటౌన్, జూన్ 8: ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత, ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య స్పష్టం చేశారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా పసుమర్తి చంద్రరావు ప్రమాణ స్వీకారం సందర్భంగా కల్లూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సామాజిక సేవలో ఆర్యవైశ్యులు అనేక కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పసుమర్తి సీతాచంద్రరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ చందారావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన కార్యదర్శులుగా గోళ్ల రాధాకృష్ణ, వనమా కిరణ్, ఉపాధ్యక్షుడిగా వీరదల్లి రాజేష్, నూకల శ్రీనివాసరావు, కోశాధికారిగా పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొప్పవరపు బలరాం, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగిశెట్టి జగదీష్‌కుమార్, నాగుబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలిగా దోసపాటి సంధ్యారాణి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా పసుమర్తి రాంబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పొలిటికల్ చైర్మన్ చింతల నరసింహారావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

ఖమ్మం, జూన్ 8 : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులను కేటాయించాలని ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెలంపల్లి వెంకట సుబ్బారావు, రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షుడు సిద్దంశెట్టి శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కార్పొరేషన్ చైర్‌పర్సన్ పదవిని కల్వ సుజాత స్వీకరించిన తరువాత ఇంతవరకు నిధుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలవకపోవడం ఆర్యవైశ్య జాతికి చేసిన ద్రోహమే అవుతుందని పేర్కొన్నారు. కార్పొరేషన్‌కు వెంటనే రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కార్యక్రమానికి హాజరైన నాటి పూర్వ విద్యార్థులు

మధిర, జూన్ 8: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1970 నుంచి 2025 వరకు చదువుకున్న పూర్వవిద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు పూర్వవిద్యార్థులు కలుసుకొని ఒకరికొకరు పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. పూర్వవిద్యార్థులు నాటి ప్రిన్సిపాల్ కర్నాటి రామ్మోహన్‌రావును, ఎకనామిక్స్ లెక్చరర్ వినోద్‌రావును శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి సత్కరించారు. అనంతరం విద్యార్థులు ఆధ్వర్యంలో పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నాటి స్నేహితులతో కలిసి నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ప్రతి విద్యార్థికి గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా మెమోంటోలను అందజేశారు. పూర్వవిద్యార్థి ప్రస్తుత తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎన్.టీ.ప్రకాశ్ గురువులకు బంగారపు ఉంగరాలను కానుకలుగా సమర్పించారు. ఎన్నో ఏళ్ల తర్వాత మిత్రులతో కలిసి మెలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఆనందంగా గడిపారు.

ప్రశాంతంగా ఐసెట్



పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు

ఖమ్మం అర్బన్, జూన్ 8 : డిగ్రీ అనంతరం ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్-25 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. రెండు సెషన్‌లలో జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్ష నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగింది. విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను తనిఖీ చేసిన అనంతరం కేంద్రాల్లోకి అనుమతించారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కొణిజర్ల, జూన్ 8: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ వంటి వాటిని ప్రభుత్వాలు అరికట్టాలని డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చింతల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్‌యాత్ర ఆదివారం మండలంలోని చిన్నమునగాలకు చేరుకుంది. తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, జోనబోయిన అంజయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, చింతనిప్పు నరసింహారావు, కంపసాటి శివరామకృష్ణ, చెరుకుమల్లి పురుషోత్తం, పాపగంటి ఆశీర్వాదం ఉన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగులను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు

మాట్లాడుతున్న షేక్ బషీరుద్దీన్

వైరాటౌన్, జూన్ 8: అప్పులు చేసి ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెట్టి నష్టపోయిన యువత దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఆరోపించారు. చెడు వ్యసనాలు వద్దు, పోరాటాలే ముద్దు.. అనే నినాదంతో డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర 10వ రోజు ఆదివారం వైరా రూరల్ మండలం అష్ణగుర్తి, గొల్లెనపాడు, గొల్లపూడి, రెబ్బవరం, జింకలగూడెం, తాటిపూడి గ్రామాల్లో యాత్ర సాగింది. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ.. కార్పొరేట్ శక్తులు ఆన్‌లైన్ రూపంలో యువతను ఆకర్షించి ఆన్‌లైన్ బెట్టింగ్ పెట్టించి లక్షల రూపాయలు కాజేస్తున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మద్దెల ప్రభాకర్, శీలం వారబాబు, సత్తెనపల్లి రమేష్, గుమ్మా ముత్తారావు, బొడ్డు మధు, గడ్డం విజయ్, రావులపాటి నాగరాజు, ఎలిజాల గోపినాథ్, కురెల్లి రాకష్, కురెల్లి ధీరజ్, వేణు తదితరులు యాత్రలో ఉన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు
ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

పెనుబల్లి, జూన్ 8: మండల పరిధిలోని పాతకుప్పెనకుంట్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొత్తకుప్పెనగుంట్ల గ్రామానికి చెందిన వాడవల్లి ఆంజనేయులు, పాతకుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన సాదెం గోపాలకృష్ణ అనే బాలుడు ద్విచక్ర వాహనంపై పాతకుప్పెనకుంట్ల జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటుండగా విజయవాడ నుంచి మణుగూరుకు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయలయ్యాయని తెలిపారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వీ.ఎం.బంజర పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడు గోపాలకృష్ణ పరిస్థితి అత్యంత విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముదిగొండ, జూన్ 8 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని పెద్దమండవకు చెందిన ఎనుముల అనిల్‌రెడ్డి స్కూటీపై ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బాణాపురం వెళ్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా బుల్లెట్ బండిపై వస్తున్న తిరువూరుకు చెందిన సర్గం శరత్‌కుమార్ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శరత్‌కుమార్ రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. అనిల్‌కు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఖమ్మం తరలించారు. శరత్‌కుమార్ అతివేగంగా, అజాగ్రత్తగా బండి నడపటం వల్లనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అనిల్ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు.

‘ఇంటింటా బడిబాట’లో ఉపాధ్యాయులు

బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఖమ్మం అర్బన్, జూన్ 8 : ఖమ్మం నగరంలోని మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఆదివారం 51వ డివిజన్‌లో ఇంటింటా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు చందర్, విష్ణు, గౌతమి, నాగుల్‌మీరా, రవి పాల్గొన్నారు.

విద్యార్థుల మృతికి సంతాపం

ఖమ్మం, జూన్ 8 : గోదావరి నదిలో ఆరుగురు విద్యార్థులు గల్లంతై ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లికి చెందిన విద్యార్థులు ఆరుగురు మేడిగడ్డ బ్యారేజీ వద్ద గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతిచెందడం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వెంకట్రామిరెడ్డికి ఏరువాక అగ్రి ఎక్సలెన్స్ అవార్డు

అవార్డు అందుకుంటున్న వెంకట్రామిరెడ్డి

ఎర్రుపాలెం, జూన్ 8: మండల పరిధిలోని మీనవోలుకు చెందిన ప్రకృతి వ్యవసాయ సాగు రైతు, శ్రీసత్యసాయి సేవా సంస్థల ఖమ్మం జిల్లా రైతు సేవా కోఆర్డినేటర్ కుడుముల వెంకటరామిరెడ్డికి నవనిర్మాణ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు వారు ఏరువాక అగ్రి ఎక్సలెన్స్ అవార్డుతో పాటు షీల్డ్, ప్రశంసాపత్రం, లక్ష్మీదేవి వెండి ప్రతిమ, రూ.2116 నగదుతో పాటు, శాలువాతో సన్మానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందర్ ఎడ్యుకేషన్ అకాడమీలో ప్రముఖ సినీనటుడు, మాజీమంత్రి బాబు మోహన్, సినీనటి కవిత, నవనిర్మాణ ఫౌండేషన్ చైర్మన్ పొన్నాల రాంబాబు, సుందర విద్యాసంస్థల అధినేత ఎన్.పి.సుందరరాజు తదితరుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు.

గౌడ ఆత్మగౌరవ సభకు భారీగా తరలిరావాలి

ఎర్రుపాలెం, జూన్ 8: ఖమ్మంలో జరిగే గౌడ ఆత్మ గౌరవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గౌడ కులస్తులు భారీగా తరలిరావాలని గౌడ సంఘం జిల్లా నాయకులు పంబి సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రఘునాథపాలెంలో కేటాయించిన స్థలంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కమ్యునిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పారిశుధ్యంపై అవగాహన

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

మధిర, జూన్ 8: రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల్లో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక జూన్ 2 నుంచి సెప్టెంబర్ 9 వరకు నిర్వహించు కార్యచరణలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో 3వ వార్డు అంబారుపేట నందు మహిళా సంఘ సభ్యులకు పారిశుధ్యంపై, తడి- పొడిచెత్తపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, మెప్మా, ఆర్‌పీ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్పొరేటీకరణే మోదీ ప్రభుత్వ లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పెనుబల్లి, జూన్ 8: వ్యవసాయ కార్పొరేటీకరణ కోసమే రైతు వ్యతిరేక నల్లచట్టాలను దొడ్డిదారిన అమలు చేయాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట రవి విమర్శించారు. ఆదివారం పెనుబల్లిలో అఖిల భారత ఐక్య రైతుసంఘం(ఏఐయూకేఎస్) కల్లూరు డివిజన్ ప్రథమ మహాసభలో ఆయన మాట్లాడారు. దేశ ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే మోదీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని ఆరోపించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒగ్గు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి లాజర్, ఉపాధ్యక్షుడిగా కే.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా తాటి రాజు, కోశాధికారిగా మంగయ్య, సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎ.వెంకటరెడ్డి, గంటా శ్రీను, బీరెల్లి లాజర్, అమర్లపూడి శరత్, కే.పుల్లారావు, తాటి రాజు, కాటినేని శ్రీనివాస రావు, ఎన్.వీ.రమణ పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

పెనుబల్లి, జూన్ 8: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగనున్న రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం వీ.ఎం.బంజరలోని అరుణోదయ మెరిట్ స్కూల్‌లో ప్రారంభమయ్యాయి. అఖిల భారత రాజకీయ తీర్మాణాలను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ వివరించగా, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పార్టీ కార్యక్రమం విశిష్టత గురించి కార్యకర్తలకు వివరించారు. పాలకులు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాల వైపు మరలించేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, మిట్టపల్లి నాగమణి, చెమట విశ్వనాథం, భూక్యా ప్రసాద్, గుడిమెట్ల బాబు, రాజనేని మంగమ్మ, తడికమల్ల చిరంజీవి, చిట్టిమోదుల కృష్ణ, సత్యం పాల్గొన్నారు.

నేత్రదానం

సత్తుపల్లిటౌన్, జూన్ 8: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వనమారెడ్డి చెంచురెడ్డి సతీమణి భారతి ఇటీవల మృతిచెందగా వారి నేత్రాలను లయన్స్‌క్లబ్ సత్తుపల్లి ద్వారా ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం సత్తుపల్లిలో జరిగిన భారతి సంతాప సభలో టీఎస్‌జీఆర్ఈఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కళ్యాణం కృష్ణయ్య, కార్యదర్శి పీ.శరత్‌బాబు పాల్గొని నివాళి అర్పించారు. కేశవరెడ్డి, భద్రుద్దీన్, రామిశెట్టి సుబ్బారావు, కృష్ణయ్య, ప్రకాశరావు, మురళీ, బోడేపుడి బాబు, దాసరి వెంకట్రామిరెడ్డి, పూర్ణచంద్రరావు, మధుసూదన్‌రాజు ఉన్నారు.

సత్తుపల్లి నుంచి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

సత్తుపల్లి, జూన్ 8: సత్తుపల్లి డిపో నుంచి ఈ నెల 27న 5 పుణ్య క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 27న శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు సత్తుపల్లి నుంచి బయల్దేరి 5 పుణ్యక్షేత్రాలు దర్శనం చేసుకొని అదేరోజు రాత్రి 10 గంటలకు తిరిగి సత్తుపల్లి చేరుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మద్దిఆంజనేయస్వామి ఆలయం, ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయం, వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, పెనుగొండలోని కన్యకాపరమేశ్వరస్వామి మాత ఆలయం, ద్వారకాతిరుమల ఆలయాలను దర్శనం చేసుకోనున్నట్లు ఆమె తెలిపారు. 5 పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు డీలక్స్ బస్ ఛార్జీ పెద్దలకు రూ.1000, పిల్లలకు రూ.700గా నిర్ణయించామన్నారు. వివరాలకు 9866619189, 9542698518 నెంబర్లను ఆమె సంప్రదించాలని కోరారు.